# GOVERNMENT DEGREE COLLEGE
# RANGASAIPET – WARANGAL

# Society service our reach programmes

## ACADEMIC YEAR 2021-2022

## Department of Zoology



**DR. G. Srinivas, Principal, GDC – RSPT Delivered a lecture on HEALTH AND HYGIENE**

RED RIBBON CLUB And Dept of Zoology organized

a Awareness programmes for all students

On

- HEALTH AND HYGIENE
- CANCER AND EFFECTS
- HIV/AIDS

## కేన్సర్ అనగానే భయపడొద్దు

ఖిలా వరంగల్: కేన్సర్ అనగానే భయపడొద్దని, నూతనంగా వచ్చిన ఆధునిక టెక్నాలజీని ఉపయోగించి కేన్సర్‌ను అంతం చేయవచ్చని కేన్సర్ స్పెషలిస్ట్ ఎంఎస్ సర్జన్ డాక్టర్ దుస్సా వినోద్‌కుమార్ తెలిపారు. వరంగల్ ఫోర్ట్‌రోడ్డులోని ఏఎస్ఎం కళాశాల, రంగశాయిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపక బృందం ఆధ్వర్యంలో వేర్వేరుగా కేన్సర్ దినోత్సవం, అవగాహన కార్యక్రమాలను శుక్రవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా వినోద్‌కుమార్ మాట్లాడుతూ మంచి ఆహారపు అలవాట్లను పాటించాలని చెప్పారు. కార్యక్రమంలో రంగశాయిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఏఎస్ఎం మహిళా డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుకుమారి, అధ్యాపకులు పాల్గొన్నారు.

సాక్షి వరంగల్ సిటీ
Sat, 05 February 2022
https://epaper.sakshi.com

నమస్తే తెలంగాణ

## కళాశాలల్లో క్యాన్సర్‌పై అవగాహన

కరీంనగర్/ఖిలావరంగల్, ఫిబ్రవరి 4: అంతర్జాతీయ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం పోర్టురోడ్డులోని ఏఎస్ఎం మహిళా కళాశాలలో క్యాన్సర్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వినోద్‌కుమార్ దుస్సా మాట్లాడుతూ క్యాన్సర్‌ను పరీక్షల ద్వారా గుర్తించి సరైన మందులు వాడాలన్నారు. ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవడం ద్వారా నివారణ సాధ్యమన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సుకుమారి, ఎన్ఎస్ఎస్ అధికారులు మంజుల, అరుణ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీదేవి, అధ్యాపకులు ఉమాదేవి, శోభారాణి, నవ్య, శ్వేత, కవిత, శ్రీవేణి, సుమలత, సుశ్రుత, వర్షిత పాల్గొన్నారు. శివనగర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో క్యాన్సర్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రిన్సిపాల్ శ్రీనివాస్ విద్యార్థులకు క్యాన్సర్‌పై అవగాహన కల్పించా రు. ఎన్ఎస్ఎస్ పీవో వాల్యానాయక్ ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో అధ్యాపకులు శ్రీనివాసులు, రహీమొద్దీన్, శ్రీనివాస్‌రెడ్డి, రెడ్డప్ప పాల్గొన్నారు.

# ఘనంగా క్యాన్సర్ దినోత్సవం

**అక్షరశక్తి, వరంగల్ :** రంగ సాయి పేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా విభాగం ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ అధ్యక్షతన ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. జి. శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా క్యాన్సర్ కారణంగా ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. ఈ వ్యాధి బారిన పడకుండా ఉండాలంటే మేలైన జీవన శైలి పాటించడం ముఖ్యమని సూచించారు. జంతు శాస్త్ర అధ్యాపకుడు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధి లోని రకాలను తెలుపుతూ ఈ వ్యాధి రావడానికి గల కారణాలను తెలుపుతూ, ప్రాథమిక స్థాయిలోనే దీన్ని గుర్తించి చికిత్స తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. జి. శ్రీనివాస్, %చీూ ూూ% వాల్య నాయక్ మరియు అధ్యాపక బృందం శ్రీనివాసులు, రహీమూద్దీన్, శ్రీనివాస్ రెడ్డి, రెడ్డప్ప, రుద్రాణి పాల్గొన్నారు.



# హెచ్ఐవీ బాధితులకు అండగా నిలవాలి

**• వరంగల్ కలెక్టర్ బి.గోపి**

వరంగల్ కలెక్టరేట్, డిసెంబరు 1 : ఎయిడ్స్ వ్యాధిగ్రస్థులపై వివక్ష చూపకుండా, వారికి అండగా నిలవాలని కలెక్టర్ బి.గోపి కోరారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో కాకతీయ వైద్య కళాశాల నుంచి వరంగల్ ఐఎంఏ హాల్ వరకు బారీర్యాలీ నిర్వహించారు. అనంతరం ఐఎంఏ హాల్‌లో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కలెక్టర్ బి.గోపి మాట్లాడారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్థులకు వారు సొంతంగా జీవించడానికి కావల్సిన రుణాలను, పెన్షన్లను జిల్లా యంత్రాంగం తరఫున మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. డీఎంహెచ్‌వో వెంకటరమణ పాల్గొని జిల్లా వ్యాప్తంగా ఎయిడ్స్ వ్యాధిగ్రస్థుల సంఖ్య, వారికి కల్పిస్తున్న చికిత్స గురించి వివరించారు. వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో ఏఆర్‌టీ సెంటర్ ద్వారా చికిత్సకు కావల్సిన మందులు తీసుకొని జీవన ప్రమాణాలు మెరుగు పర్చుకోవచ్చని తెలిపారు. క్షేత్రస్థాయిలో వ్యాధి లక్షణాలు ఉన్నవారిని వైద్యసిబ్బంది, ఆశా కార్యకర్తలు గుర్తించి నిర్ధారణ పరీక్షలు చేయించాలన్నారు. ఈ సందర్భంగా ఎయిడ్స్ వ్యాధి నిర్మూలనకు కృషి చేస్తున్న వైద్య సిబ్బందికి, స్వచ్ఛంద సేవాసంస్థలకు కలెక్టర్ పురస్కారాలు అందజేశారు. ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్, ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ వి.బాలాజీ, కార్యదర్శి డాక్టర్ నారాయణరెడ్డి, జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ చల్లా మధుసూదన్, డాక్టర్ సుదార్‌సింగ్, డాక్టర్ గోపాల్ రావు, డాక్టర్ ప్రకాశ్ రావు, నర్సింహా రెడ్డి, అనిల్‌కుమార్, జమాల్, పాలకుర్తి సదానందం, నర్సింగ్ కాలేజీ విద్యార్థులు, ఎన్‌సీసీ విద్యార్థులు, వైద్యసిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

**ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..**

● శంభునిపేట : ఎయిడ్స్‌వ్యాధి ప్రాణాంతకమైనదికాదని మధుమేహం, రక్తపోటు మాదిరిగా దీర్ఘకాలిక వ్యాధి అని రంగశాయిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జి.శ్రీనివాస్ అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ పీవో వాల్యానాయక్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, సోమయ్య, శ్రీనివాస్‌రెడ్డి, రమేష్, బగీరద్, రెడ్డప్ప పాల్గొన్నారు.

అలాగే ఎయిడ్స్ నియంత్రణపై రంగశాయిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులుశంభునిపేట జంక్షన్ నుంచి కళాశాల వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శోబాదేవి, రజిత, ఎన్‌ఎస్ఎస్ కోఆర్డినేటర్ చీరాంజన్ పాల్గొన్నారు.

**● వర్ధన్నపేటలో..**

వర్ధన్నపేట : ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మించాలని కోరుతూ వర్ధన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, బారతి డిగ్రీ కళాశాలలో వేరు వేరుగా బుధవారం అవగాహన ర్యాలీలు, సదస్సులు నిర్వహించారు. ప్రపంచ ఎయిడ్స్ రహిత దినోత్సవం సందర్భంగా బారతి కళాశాల విద్యార్థులు ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం సర్కిల్‌లో మానహారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బారతి కళాశాలల చైర్మన్ జన్నపురెడ్డి ఆశోక్‌రెడ్డి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కనకచారి, ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ వెంకన్న, అధ్యాపకులు రామకృష్ణ, మధుకర్, మహేందర్, సామాజిక కార్యకర్త బంక మాణిక్యరావు,లెక్చరర్లు రాజేంద్రప్రసాద్, జ్యోతిర్మయి పాల్గొన్నారు.

**నర్సంపేట పట్టణంలో..**

నర్సంపేట టౌన్ : ప్రజల్లో ఎయిడ్స్‌పై అవగాహన కల్పించడానికే అవగాహన ర్యాలీలు నిర్వహించడం జరుగుతున్నదని నర్సంపేట ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ గోపాల్ అన్నారు. ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా నర్సంపేట పట్టణంలో ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది, నర్సంపేట మండలం బిట్స్ కళాశాల విద్యార్థులు చేపట్టిన ర్యాలీని విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎ.రాజేంద్రప్రసాద్‌రెడ్డి ప్రారంభించారు. ఈ ర్యాలీ వరంగల్ క్రాస్‌రోడ్డు నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు కొనసాగింది. బిట్స్ విద్యాసంస్థల కార్యదర్శి డాక్టర్ జి.రాజేశ్వర్‌రెడ్డి, ఏవో సురేష్ పాల్గొన్నారు.






కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది. ఎయిడ్స్ నివారణపై ప్రచారం చేస్తున్న రంగశాయిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు



In charge_Dept of Zoology

